ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11-03-2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి రెండు రోజుల పాటు పంజాబ్, కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్‌లో పర్యటిస్తారు.

2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల మారిషస్ పర్యటన కై ఈ ఉదయం పోర్ట్ లూయిస్‌కు చేరుకుంటారు.

3. 2024-25 సంవత్సరానికి ప్రధాన వ్యవసాయ పంటల ఉత్పత్తి రెండవ ముందస్తు అంచనాలను వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది.

4. మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో భాగంగా నిన్న ముంబైలో జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్, గుజరాత్ జెయింట్స్ ను 9 పరుగుల తేడాతో ఓడించింది.

----------------------------

**MORN. PM-MAURITIUS VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల మారిషస్ పర్యటన కై ఈ ఉదయం పోర్ట్ లూయిస్‌కు చేరుకుంటారు. ఈ పర్యటనకు బయలుదేరే ముందు నరేంద్ర మోదీ

ఒక సందేశం ఇస్తూ మన దేశానికి సముద్రతీర ప్రాంతంలో మారిషస్ దగ్గరి పొరుగు దేశంగా ఉందని, హిందూ మహాసముద్రంలో కీలక భాగస్వామిగా ఆఫ్రికన్ ఖండానికి ప్రవేశ ద్వారం మారిషష్ ఉందని ప్రధానమంత్రి అన్నారు. రెండు దేశాలు చరిత్ర, భౌగోళికం, సంస్కృతి సంబంధాలు కలిగి ఉన్నాయని నరేంద్ర మోదీ అన్నారు. గట్టి పరస్పర విశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై ఉమ్మడి నమ్మకం, వైవిధ్యాన్ని చాటడం రెండు దేశాలకు ఉన్న బలాలు అని ఆయన అన్నారు. మారిషస్ నాయకత్వంతో కలిసి పనిచేయడానికి, ప్రజల పురోగతి, శ్రేయస్సు కోసం, అలాగే హిందూ మహాసముద్ర ప్రాంతంలో భద్రత, అభివృద్ధి కోసం శాశ్వత స్నేహాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయడానికి తాను ఎదురు చూస్తున్నానని ప్రధానమంత్రి అన్నారు. నరేంద్ర మోదీ ఈరోజు సర్ సీవూసాగూర్ రామ్‌గూలం బొటానికల్ గార్డెన్‌ను సందర్శించి సర్ సీవూసాగూర్ రామ్‌గూలం, సర్ అనిరూద్ జుగ్నాథ్‌లకు నివాళులు అర్పిస్తారు. ఈ కాంప్లెక్స్‌లో ఆయన ఒక మొక్కను కూడా నాటుతారు. అనంతరం ఆ దేశ అధ్యక్షుడు ధరమ్ గోకుల్‌ను నరేంద్ర మోదీ కలుసుకుంటారు. ఈ సాయంత్రం ఒక కమ్యూనిటీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి మారిషస్‌లో నివసిస్తున్న భారత సంతతికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. తరువాత మారిషస్ ప్రధానమంత్రి నవీన్ చంద్ర రామ్‌గులమ్‌తో నరేంద్ర మోదీ సమావేశమవుతారు. ప్రధానమంత్రి మోదీ రేపు మారిషస్ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవుతారు. భారత నావికాదళానికి చెందిన నౌకతో పాటు భారత రక్షణ దళాల బృందం ఈ వేడుకల్లో పాల్గొంటుంది. ఈ పర్యటన సందర్భంగా సముద్ర భద్రత, సామర్థ్య నిర్మాణం, వాణిజ్య రంగాలలో అనేక ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది.

**NSD**

-------------------

**PREZ-PUNJAB VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి రెండు రోజుల పాటు పంజాబ్, కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్‌లో పర్యటిస్తారు. రాష్ట్రపతి ఈ సందర్భంగా భటిండాలోని పంజాబ్ సెంట్రల్ యూనివర్సిటీ (CUP), అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (AIIMS) స్నాతకోత్సవాలకు హాజరవుతారు. రాష్ట్రపతితో పాటు పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా కూడా ఈ రెండు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఆకాశవాణి ప్రతినిధి తెలియజేస్తున్నారు. పంజాబ్ సెంట్రల్ యూనివర్సిటీలో రాష్ట్రపతి 1,031 పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు, 60 పిహెచ్.డి. డిగ్రీలను ప్రదానం చేస్తారు, ప్రతిభావంతులైన విద్యార్థులకు 43 బంగారు పతకాలను కూడా ప్రదానం చేస్తారు. అలాగే అసాధారణ స్థాయిలో కృషి చేసినందుకు గుర్తింపుగా విశిష్ట వ్యక్తులకు ఐదు గౌరవ కాసా (డి.లిట్.) డిగ్రీలను రాష్ట్రపతి ప్రదానం చేస్తారు. ఎయిమ్స్ లో రాష్ట్రపతి MBBS, డాక్టర్ ఆఫ్ మెడిసిన్, మాస్టర్ ఆఫ్ సర్జరీ మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జరీలలో 72 డిగ్రీలను, పతకాలను ప్రదానం చేస్తారు. సాయంత్రం, రాష్ట్రపతి గౌరవార్థం పంజాబ్ ప్రభుత్వం మొహాలిలో నిర్వహించే పౌర స్వాగత కార్యక్రమానికి ద్రౌపది ముర్ము హాజరవుతారు. పంజాబ్, హర్యానా గవర్నర్లు ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖులు కూడా హాజరవుతారు. రేపు చండీగఢ్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయం 72వ స్నాతకోత్సవ వేడుకలకు రాష్ట్రపతి హాజరవుతారు.

**NSD**

--------------------

**REV RS - RAILWAY AMENDMENT BILL**

రాజ్యసభ నిన్న ఆమోదం తెలపడంతో రైల్వే సవరణ బిల్లు 2024ను పార్లమెంటు ఆమోదించింది. ఈ బిల్లు 1989 రైల్వే చట్టం సవరణ బిల్లు కాగా రైల్వే బోర్డు అధికారాన్ని పెంచడానికి, సంస్థ పనితీరు స్వాతంత్ర్యాన్ని పెంచడానికి ఉద్దేశించింది.

లోక్‌సభ ఇప్పటికే ఈ బిల్లుకు గత సంవత్సరం ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్.. మౌలిక సదుపాయాల ఆధునీకరణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయడం భద్రతను మెరుగుపరచడంపై దృష్టి సారించి భారత రైల్వే నిరంతరం సంస్కరణలను అమలు చేస్తోందని అన్నారు. గత 11 సంవత్సరాలలో, 34 వేల కొత్త రైల్వే ట్రాక్‌లు నిర్మించామని 45 వేల కిలోమీటర్ల ట్రాక్‌లను విద్యుదీకరించామని ఆయన అన్నారు. ప్రభుత్వం రైల్వే ప్రయాణీకుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని వైష్ణవ్ చెబుతూ...

**-----------బైట్------------**

**NSD**

--------------------

**JAISHANKAR-ARMENIA FM**

భారత్, అర్మేనియాల మధ్య సంబంధాలు దీర్ఘకాలంగా కొనసాగుతున్నాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. నిన్న ఢిల్లీలో అర్మేనియా విదేశాంగ మంత్రి అరారత్ మిర్జోయన్‌తో జరిగిన సమావేశంలో డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ, ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, రక్షణ సహకారం పెరిగిందని అన్నారు. వారు అంతర్జాతీయ బిగ్ క్యాట్ కూటమిలో అర్మేనియా చేరడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మొదటి ఆర్మేనియన్ వార్తాపత్రిక భారతదేశంలో ప్రచురించబడిందని విదేశాంగ మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసారు.

**NSD**

--------------------

**బ్రేక్**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని తాజా వార్తల కోసం హైదరాబాద్

ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ని సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------

**MORN. LS - WORKER**

ఈ-శ్రమ్ పోర్టల్‌లో 30 కోట్ల 68 లక్షలకు పైగా అసంఘటిత కార్మికులు నమోదు చేసుకున్నారని కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. అసంఘటిత కార్మికుల సమగ్ర జాతీయ డేటాబేస్‌ను రూపొందించడానికి ఈ పోర్టల్ 2021లో ప్రారంభమైంది. నిన్న లోక్‌సభలో కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం చెబుతూ... నమోదైన మొత్తం కార్మికులలో 53 శాతం కంటే ఎక్కువ మంది మహిళలే ఉన్నారని చెప్పారు. ఇప్పటివరకు, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలకు చెందిన 13 పథకాలు ఈ-శ్రమ్ పోర్టల్ తో అనుసంధానం అయ్యాయని వివరించారు. వీటిలో ప్రధాన మంత్రి-స్వానిధి, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన – గ్రామీణ్, ఆయుష్మాన్ భారత్ - ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాలు ఉన్నాయి.

**NSD**

--------------------

**AGRICULTURE-DATA**

2024-25 సంవత్సరానికి ప్రధాన వ్యవసాయ పంటల ఉత్పత్తికి సంబంధించిన రెండవ ముందస్తు అంచనాలను వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ఖరీఫ్ ఆహార ధాన్యాల ఉత్పత్తి సుమారు వెయ్యి 664 లక్షల మెట్రిక్ టన్నులుగా అంచనా వేయగా, రబీ ఆహార ధాన్యాల ఉత్పత్తి వెయ్యి 645 లక్షల మెట్రిక్ టన్నులను మించి ఉంటుందని, ఖరీఫ్ బియ్యం ఉత్పత్తి వెయ్యి 206

లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఉంటుందని అంచనా. కాగా ఇది 2023-24లో దాదాపు పెయ్యి 132 LMT నుండి పెరిగింది. కంది, శనగ ఉత్పత్తి వరుసగా 35.11 లక్షల మెట్రిక్ టన్నులు, 115.35 లక్షల మెట్రిక్ టన్నులుగా అంచనా వేయబడింది. ప్రధాన వ్యవసాయ పంటలపై డేటాను విడుదల చేస్తూ, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.

**NSD**

--------------------

**REV.WPL CRICKET**

మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో భాగంగా నిన్న ముంబైలోని బ్రాబోర్న్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్, గుజరాత్ జెయింట్స్ ను 9 పరుగుల తేడాతో ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 179 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో గుజరాత్ జెయింట్స్ 170 పరుగులకు ఆలౌట్ అయింది. ముంబై ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ WPL చరిత్రలో రికార్డు స్థాయిలో ఆరోసారి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నారు. ఈ రోజు ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో అదే స్టేడియంలో ఆడుతుంది. ఈ మ్యాచ్ ఈ సాయంత్రం ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

--------------------

**GREENLAND ELECTIONS**

గ్రీన్లాండ్ తన భవిష్యత్తును రూపొందించుకునేందుకు రేపు ఎన్నికలకు వెళుతోంది. అత్యధిక స్వాతంత్ర్యం కావాలని జరుగుతున్న చర్చల మధ్య, ట్రంప్ గతంలో చేసిన

కొనుగోలు ప్రతిపాదన నేపథ్యంలో గ్రీన్లాండ్ వాసులు అమెరికాలో చేరడాన్ని వ్యతిరేకిస్తున్నారని ఈ ఎన్నికలు చెప్తున్నాయి. అవసరమైతే సైనిక, ఆర్థిక శక్తిని ఉపయోగించి, స్వయంప్రతిపత్తి గల భూభాగాన్ని స్వాధీనం చేసుకోవాలని డొనాల్డ్ ట్రంప్ పదే పదే చేసిన ప్రకటనల నేపథ్యంలో ఈ ఎన్నికలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి.

**NSD**

--------------------

**ఎండ్ ...**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు మీరు వినవచ్చు.

**MK MP-II**

**11.03.2025**

**MORN. PM-MAURITIUS VISIT**

Prime Minister Narendra Modi will reach Port Louis this morning on a two-day State visit to Mauritius. In his departure statement, the Prime Minister said that Mauritius is a close maritime neighbour, a key partner in the Indian Ocean, and a gateway to the African Continent. Mr Modi said both nations are connected by history, geography and culture. He said deep mutual trust, a shared belief in the values of democracy, and celebration of diversity are the strengths of both countries.

The Prime Minister said he is looking forward to the opportunity to engage with the Mauritius leadership to elevate the partnership in all its facets and strengthen the enduring friendship for the progress and prosperity of peoples, as well as for security and development in the Indian Ocean Region. He expressed confidence that this visit will build on the foundations of the past and open a new and bright chapter in the India and Mauritius relationship.

Mr Modi will visit the Sir Seewoosagur Ramgoolam Botanical Garden today to pay tribute to Sir Seewoosagur Ramgoolam and Sir Anerood Jugnauth. He will also plant a sapling in this complex. After this, the Prime Minister will meet President Dharam Gokul. Mr Modi will participate in a

community event this evening. A large number of people of Indian origin living in Mauritius will be present on this occasion. Later, Mr Modi will meet his Mauritius counterpart Navin Chandra Ramgoolam.

Prime Minister Modi will attend the National Day celebrations of Mauritius tomorrow as the Chief Guest. A contingent of Indian Defence Forces will participate in the celebrations along with a ship from the Indian Navy. Several pacts in areas of maritime security, capacity building and trade are likely to be signed during the visit. The relationship between India and Mauritius is very old and multifaceted. This visit of the Prime Minister is expected to take these relations to newer heights.

**Anupam/Vikalp/Suparna/CB/0435HRS**

**MK:: HK MP-I 11.03.2025**

**PREZ-PUNJAB VISIT**

President Droupadi Murmu will be on a two-day visit to Punjab and Union Territory Chandigarh starting today.

During her Punjab visit, she will be gracing two convocation ceremonies of the Central University of Punjab (CUP) and All India Institute of Medical Sciences (AIIMS) at Bathinda. The President will be accompanied by Punjab Governor, Gulab Chand Kataria at both the events besides other dignitaries. Our correspondent reports that elaborate security arrangements have been put in place at all the venues.

**(V/C- RAJESH BALI)**

***"At the Central University of Punjab, the President will confer 1,031 postgraduate degrees and 60 Ph.D. degrees, while 43 Gold Medals will also be awarded to meritorious scholars for their academic excellence. Five Honorary Causa (D.Litt.) degrees will also be given to distinguished personalities in recognition of their exceptional contributions in their respective fields.***

***At AIIMS, the President will present 72 degrees and medals in MBBS, Doctor of Medicine, Master of Surgery and Master of Dental Surgery.***

***During the evening, the President will attend a civic reception at Mohali which has been hosted by the Punjab Government in her honour. Governors and Chief Ministers of Punjab and Haryana and other dignitaries will be present there.***

***On March 12th, the President will grace the 72nd convocation ceremony of Panjab University (PU) at Chandigarh. RAJESH BALI, AKASHVANI NEWS, JALANDHAR."***

**RAJESH BALI/JALANDHAR/MAIL/0448**

**MK** **MP-I**

**11.03.2025**

**AGRICULTURE-DATA**

The Ministry of Agriculture and Farmers' Welfare has released Second Advance Estimates of production of Major Agricultural Crops for the year 2024-25. The estimated Kharif food grain production stands at approximately one thousand 664 lakh metric tons, while Rabi food grain production is projected to exceed one thousand 645 lakh metric tons.

Kharif rice production is estimated at over one thousand 206 lakh metric tons, marking an increase from around one thousand 132 LMT in 2023-24. Production of tur and gram is estimated at 35.11 lakh metric tons and 115.35 lakh metric tons, respectively.

Releasing the data on major agricultural crops, Union Minister of Agriculture and Farmers' Welfare Shivraj Singh Chouhan said that under the leadership of Prime Minister Narendra Modi, the Central Government is continuously working towards the development of the agricultural sector. He highlighted that the Ministry of Agriculture is providing assistance and encouragement to farmers through various schemes, resulting in a record increase in agricultural crop production.

**<><><>ANAND/BHANU/cb/0518HRS**

**NEELAM** **NP-II**

**10.03.2025**

**GREENLAND ELECTIONS**

Greenland is heading to the polls tomorrow for decisive elections that could shape its future. Amid discussions of greater independence, polls show that Greenlanders oppose joining the United States, despite Trump's past buyout proposal.

The elections have attracted global attention after Donald Trump's repeated assertions about acquiring the autonomous territory, using military and economic force if necessary. The poll, which takes place against a backdrop of growing calls for independence, is also being closely scrutinised by Denmark, which ruled Greenland as a colony until 1953 and continues to control its foreign and security policy. Greenland, along with the Faroe Islands, remains part of the Danish kingdom.

In his speech to Congress last week, Trump said that he would acquire Greenland "one way or the other". And yesterday, he appealed to Greenlanders directly by reiterating his invitation to join the US and

pledging to "invest billions of dollars to create new jobs for them.

**EINC DESK/NET/0148**

**MK MP-I**
**11.03.2025**
**JAISHANKAR-ARMENIA FM**

External Affairs Minister Dr S Jaishankar said India and Armenia ties are deeply rooted in history. During the opening remarks in his meeting with Foreign Minister of Armenia Ararat Mirzoyan in Delhi yesterday, Dr Jaishankar said bilateral trade and defence collaboration have increased. He also expressed happiness that they have joined the International Big Cat alliance.

The External Affairs Minister noted that the first Armenian newspaper was published in India. **<><>Suparna/cb/0509HRS**

**MK MP-I 11.03.2025**
**MORN. LS - WORKER**

Government has informed that that over 30 crore 68 lakh unorganised workers have been registered on e-Shram Portal. The portal was launched in 2021 for creation of a comprehensive National Database of Unorganised Workers. In a written reply to a question in the Lok Sabha yesterday, Minister of State for Labour and Employment Minister Shobha Karandlaje said that of the total registered workers, more than 53 per cent are women. She said, so far, 13 schemes of different Central Ministries and Departments have already been integrated with the e-Shram. This include PM-SVANidhi, Pradhan Mantri Suraksha Bima Yojana, Pradhan Mantri Jeevan Jyoti Bima Yojana, Pradhan Mantri Awas Yojana - Gramin and Ayushman Bharat - Pradhan Mantri Jan Arogya Yojana.

**<><> DIPENDRA/ ANAND/cb/ 0541HRS**

**SANJIO : MEENU EPP**
**10.03.2025**
**REV RS - RAILWAY AMENDMENT BILL**

**Parliament has passed the Railways (Amendment) Bill 2024 with the Rajya Sabha approving it today. The bill seeks to amend the Railways Act 1989 and intended to enhance the power of the Railways Board and enhance the functioning and independence of**

**the body. Lok Sabha has already given its nod to this Railways (Amendment) Bill 2024 last year.**

**Replying to a discussion on the Bill, Railways Minister Ashwini Vaishnaw said, Indian railway is undergoing continuous reforms focussing on infrastructure modernisation, technology adoption and improves safety. He said, in the last 11 years, 34 thousand new railway tracks have been laid down and 45 thousand kilometres of tracks have been electrified. Mr Vaishnaw said the government has accorded high priority to railway and passenger safety. He said, during the UPA regime only eight to ten thousand crore rupees was allocated towards safety measures but in the Modi government over one lakh crore rupees is being invested in this aspect. The Minister said, unmanned railway crossings have been completely eliminated. Mr Vaishnaw highlighted that the annual rail accidents have come down significantly from 171 incidents to 30. He said that the government is not satisfied with this improvement and is taking more steps to curb it. He also talked about LHB coaches, fog safety devices and anti-collision device KAVACH.**

**The Minister also rejected the opposition allegation saying that the Modi government believes in cooperative federalism and lots of projects are being executed in cooperation with the state government.**

**To a question on a recent incident at New Delhi railway stations, Mr Vaishnaw said, the probe in the matter is going on and the matter should not be politicised. The Minister rejected the allegation of opposition members saying that the CCTV cameras were not switched off after the New Delhi stampede. He said, to prevent such incidents in future, the Ministry will set up a permanent holding area at 60 railway stations across the country. Mr Vaishnaw informed that as a pilot project, the work on five railway stations namely New Delhi, Anand Vihar, Varanasi, Ayodhya and Ghaziabad has begun.**

Earlier, initiating the discussion on the bill, Vivek K Tankha of Congress said that Indian railways carry not only just passengers but the hopes, dreams and struggle of billions of people. He said, for the growth of the railways it is necessary to grant full autonomy to the Railway board and railway should become a transparent organisation. Mr Tankha also demanded to restore the subsidies in Railways for senior citizens and journalists. Supporting the Bill, BJP MP Subhash Barala said, the aim of this bill is to make the administrative functioning of Railways more smooth,

transparent and accountable. He said, the bill intends to grant legal backing to the railway board which will bring comprehensive changes in the railway. Sushmita Dev of Trinamool Congress said the priority of the government should ensure safety and security of passengers. Members from other political parties took part in the discussion.<>

**<><>DIPENDRA/ANAND/1907**

**MK MP-II 11.03.2025**

**REV.WPL CRICKET**

In the Women's Premier League (WPL) Cricket, Mumbai Indians defeated Gujarat Giants by 9 runs at the Brabourne Stadium in Mumbai last night. With this win, Mumbai Indians joined Delhi Capitals at 10 points but stayed at second position due to a lower net run-rate. On being invited to bat first, Mumbai Indians made 179 runs for 6 wickets in stipulated 20 overs. Skipper Harmanpreet Kaur scored highest 54 runs. In response to this, Gujarat Giants got bundled out for 170 on their last ball of innings despite Bharti Fulmali's fiery innings of 61 runs in just 25 balls. For Mumbai Indians, Hayley Matthews and Amelia Kerr bagged 3 wickets each. Mumbai Indians skipper Harmanpreet Kaur got the Player of the Match award for record sixth time in the history of WPL.

Today, Mumbai Indians will face Royal Challengers Bengaluru at the same venue to strengthen their chances of finishing on top of standings. The match will begin at 07:30 this evening.

**CHIRAG/NET/0623HRS**